సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 857 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 17-07-2026


## రాయలసీమ కరవుకు గోదావరి జలాలే శాశ్వత పరిష్కారం



- పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సత్యకుమార్, పురందేశ్వరి, మాధవ్ తదితరులు
- పోలవరం కోసం మరో రూ. 30 వేల కోట్లు ఇచ్చేందుకు కేంద్రం రెడీగా ఉందన్న సత్యకుమార్
- పోలవరంను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న మాధవ్

రాయలసీమ ప్రాంతంలో దశాబ్దాలుగా వేధిస్తున్న కరవు రక్కసిని తరిమికొట్టేందుకు గోదావరి జలాల తరలింపే శాశ్వత పరిష్కారమని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ భారీ ఆర్థిక మద్దతు ఇస్తోందని ఆయన కొనియాడారు. ఈరోజు జరిగిన పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర సందర్భంగా.. కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో

## 100 కేసులు పెట్టినా భయపడను.. ముద్రగడ ఆత్మ శాంతి కోసమే అడ్డుకున్నా



- ముద్రగడ ఆత్మశాంతి కోసమే అలా చేశా!
- ప్రభుత్వం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసిందన్న అంబటి
- ముద్రగడ బతికున్నప్పుడు ఆయనను చిత్రహింసలకు గురిచేశారని మండిపాటు
- ప్రభుత్వంపై కాపు సామాజికవర్గంలో వ్యతిరేకత వ్యక్తమవుతోందని వ్యాఖ్య

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల సందర్భంగా జరిగిన ఘటనల నేపథ్యంలో తనపై నమోదైన కేసుపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు స్పందించారు. తనను రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం కేసులు నమోదు చేస్తోందని ఆరోపించారు. ముద్రగడ పద్మనాభం ఆత్మశాంతి కోసమే తాను పోలీసులను అడ్డుకున్నానని అంబటి రాంబాబు చెప్పారు. ముద్రగడ కుటుంబ సభ్యులు అధికార లాంఛనాలు వద్దని స్పష్టంగా చెప్పినప్పటికీ, ప్రభుత్వం వాటిని నిర్వహించేందుకు ప్రయత్నించడం సరైంది కాదని విమర్శించారు. ముద్రగడ కోరికను గౌరవించాలనే మిగతా 2లో

- ఇటీవల పవన్ కల్యాణ్ కు శస్త్రచికిత్స
- హైదరాబాదులో పవన్ నివాసానికి వెళ్లిన ఏపీ గవర్నర్
- ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైనం
- పవన్ ఇంటిలోని గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలపై చర్చ
- త్వరగా కోలుకుని విధుల్లో చేరాలని ఆకాంక్ష
- గవర్నర్ రాక పట్ల కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్
- పూరీ జగన్నాథ్ రథయాత్రను పురస్కరించుకుని భక్తులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు
- ప్రతి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించిన పవన్
- ప్రతి ఇంటిని సుఖసంతోషాలతో నింపాలని ఆకాంక్ష
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గురువారం పరామర్శించారు
- ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్, ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.
- కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో జరిగిన ఘటనలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు

## ఆ ఘటనలపై పోలీసులు
# సమగ్ర దర్యాప్తు చేయాలి

### జగన్నాథుని ఆశీస్సులతో దేశమంతా సుభిక్షంగా ఉండాలి


### హైదరాబాదులో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన గవర్నర్ అబ్దుల్ నజీర్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గురువారం పరామర్శించారు. ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్, ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం గవర్నర్ ఆయన నివాసానికి చేరుకుని, ఆయన్ను ఆత్మీయంగా పలకరించారు. శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. వైద్య నిపుణుల సూచనలను, సలహాలను తప్పనిసరిగా పాటించాలని పవన్‌కు సూచించారు. ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, ప్రజా సేవలో తన విధులను తిరిగి ప్రారంభించాలని మిగతా 2లో



## న్యూజిలాండ్‌లో భూకంపం... సునామీ హెచ్చరిక జారీ

- న్యూజిలాండ్ దక్షిణ దీవిని వణికించిన భూకంపం
- రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైన తీవ్రత
- పశ్చిమ తీరం ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ



న్యూజిలాండ్‌లో భూకంపం సంభవించింది. దేశంలోని దక్షిణ దీవిలో గురువారం 6.3 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు వెంటనే సునామీ హెచ్చరికలు జారీ చేశారు. మిగతా 2లో

## మా ప్రయోజనాలకు భంగం కలిగితే చూస్తూ ఊరుకోం..

- హర్మూజ్ జలసంధిలో పెరిగిన ఉద్రిక్తతలు
- ఇరాన్‌పై రెండో విడత దాడులు చేసిన అమెరికా
- శత్రువుల చర్యలను సహించబోమని ఇరాన్ హెచ్చరిక
- విఫలమైన శాంతి ఒప్పందంతో మళ్లీ మొదలైన ఘర్షణ



అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ భగ్గుమన్నాయి. వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిలో ఇరు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. తాజాగా ఇరాన్‌పై రెండో విడత వైమానిక దాడులు నిర్వహించినట్లు మిగతా 2లో

## శత్రువే అయినా ప్రశంసించాల్సిందే..

- అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ.. డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ఆసక్తి రేపుతున్నాయి.
- ఒకవైపు ఇరాన్‌పై సైనిక ఒత్తిడి కొనసాగిస్తూనే.. మరోవైపు అదే దేశానికి ట్రంప్ బహిరంగంగా కృతజ్ఞతలు తెలిపారు.



అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ.. డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ఆసక్తి రేపుతున్నాయి. మిగతా 2లో

## పూరీ జగన్నాథ రథయాత్రలో కలకలం..
# 120 మంది ఆసుపత్రిపాలు

### పూరీ జగన్నాథ రథయాత్రలో 10లక్షల మంది భక్తులు హాజరయ్యారు.

- పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది.
- రథయాత్రలో పరిస్థితి అదుపు తప్పి తొక్కిసలాట జరిగింది.
- ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా 120మందికి గాయాలైనట్లు తెలుస్తోంది.
- ఒడిశా టీవీ కథనాల ప్రకారం..పూరీ జగన్నాథ రథయాత్రలో 10లక్షల మంది భక్తులు హాజరయ్యారు.



ఒడిశా: పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. రథయాత్రలో పరిస్థితి అదుపు తప్పి తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా 120మందికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఒడిశా టీవీ కథనాల ప్రకారం..పూరీ జగన్నాథ రథయాత్రలో మిగతా 2లో

## సెకండ్ చాన్స్ ఉండదు.. మంత్రులకూ విజయ్ వార్నింగ్



తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ అవినీతిపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు.

తన ప్రభుత్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారికి ఎలాంటి రెండో అవకాశం ఉండదని గురువారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ అవినీతిపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. తన ప్రభుత్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి మిగతా 2లో

## ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతోనే
# వేగంగా అభివృద్ధి సాధ్యం

### పీపీపీతోనే వేగంగా అభివృద్ధి

- భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం ఖాయమన్న సీఎం చంద్రబాబు
- త్వరలో 'పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0'కు రూపకల్పన
- పీపీపీ కింద రూ.1.23 లక్షల కోట్ల విలువైన 260 ప్రాజెక్టులు
- నిరర్థక ప్రభుత్వ ఆస్తులను అవకాశాలుగా మార్చుకోవాలని ఆదేశం



భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, మిగతా 2లో

## అంత్యక్రియల్లో ఆంబోతులా రంకెలేశారు



- ముద్రగడ అంత్యక్రియల సందర్భంగా పోలీసులను అడ్డుకున్న అంబటి
- చావు దగ్గర నీచమైన రాజకీయం చేశారని బుచ్చయ్య చౌదరి మండిపాటు
- జగన్ ఎక్కడకు వెళ్లినా అల్లర్లు సృష్టిస్తున్నారని విమర్శ

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల వేళ చోటుచేసుకున్న పరిణామాలు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రవర్తనపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మిగతా 2లో

- ప్రభుత్వ భూములను దోచిపెడుతున్నారని మండిపాటు
- అమరావతిలో చదరపు అడుగుకు రూ. 20 వేలకు పైగా ఖర్చు చూపిస్తున్నారని ఆరోపణ
- ప్రతి రంగంలో మాఫియా రాజ్యమేలుతోందని విమర్శ
- పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తలు కోసం యాప్ డిజైన్ చేశారు. పార్టీ నేతలంతా నేరుగా కార్యకర్తలతో టచ్‌లో ఉండేలా ఈ యాప్‌ను రూపొందించారు.
- వైఎస్సార్‌సీపీ నుంచి ఇవాళ అధికారిక 'జగన్ 2.0 సూపర్ యాప్'ను ఆవిష్కరిస్తున్నామన్నారు.
- "ఈ రోజు ఏం జరుగుతోంది అంటే.. సోషల్ మీడియాలో మన వాళ్లు పోస్ట్ చేసిన కంటెంట్‌ను ఇష్టం వచ్చినట్లుగా డిలీట్ చేయడం,అందుకోసం ఇష్టానుసారం కుట్రలు పన్నడం.. ఇవన్నీ జరుగుతున్న నేపథ్యంలో మనమే ఒక యాప్ తీసుకొచ్చి ఒక ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేస్తున్నాం.

## రాష్ట్రాన్ని దోచేస్తున్నారు..
# అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు

### 'జగన్ 2.ఓ సూపర్‌యాప్' ఆవిష్కరించిన జగన్


### జగన్ అధ్యక్షతన వైసీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం

### కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్




ఎందుకంటే పార్టీలో ప్రతి ఒక్కరికి ఇది అందుబాటులో ఉంటుంది కాబట్టి. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తలు కోసం యాప్ డిజైన్ చేశారు. పార్టీ నేతలంతా మిగతా 2లో

## బాబు రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ.. జగన్ రాయలసీమ రత్నం



- జగన్ ను విమర్శించడమే చంద్రబాబు, లోకేశ్ ఏకైక పనిగా పెట్టుకున్నారన్న రాచమల్లు
- లోకేశ్ కడప జిల్లా పర్యటన వల్ల ఒరిగిందేమీ లేదని ఎద్దేవా
- అమరావతి రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని మండిపాటు

కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దగా చేస్తోందని... చంద్రబాబు, లోకేశ్ వైసీపీ అధినేత జగన్ ను మిగతా 2లో

## తహసీల్దార్ ఆంజనేయులు చొరవతో 500 కుటుంబాల ఇంటి పట్టాల కల సాకారం

వందేళ్ల నాటి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

తహసీల్దార్ ఆంజనేయులుకు ఘనంగా సన్మానించిన లబ్ధిదారులు



**కర్నూలు ప్రతినిధి, జూలై 16, (సీమకిరణం న్యూస్) :** వందేళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న భూ సమస్యకు తెరదించడంలో కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు కీలక పాత్ర పోషించారు. ఆయన చొరవ, నిరంతర కృషి ఫలితంగా 500 కుటుంబాలకు ఇంటి పట్టాలు అందేలా మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు, గ్రామ పెద్దలు తహసీల్దార్ ఆంజనేయులుకు పూలదండ వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించడంలో ఆయన చూపిన నిబద్ధతను కొనియాడారు. భూ సమస్య పరిష్కారంలో జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అధికారుల సమన్వయంతో చర్యలు వేగవంతం కాగా, తహసీల్దార్ ఆంజనేయులు కీలక పాత్ర పోషించారని పలువురు అభినందించారు. 500 కుటుంబాలకు ఇంటి పట్టాలు లభించడం వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపిందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## గుత్తిలో సకాలంలో వర్షాలు రావాలని వరుణ యాగం చేపట్టిన వైసిపి నాయకులు.

**గుత్తి(సీమకిరణం న్యూస్) :జూలై 16 :** గుత్తి పట్టణంలోని పురాతన కాశీ విశ్వేశ్వర శివాలయంలో గుంతకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వైబివెంకటరామి రెడ్డి సూచన మేరకు గుత్తి వైసీపీ నాయ కులు ఆధ్వర్యంలో వరుణ యాగం మరియు ప్రత్యేక పూజలు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడక ఇటు రైతులు మరియు సాగుకు మరియు తాగునీటికి తీవ్ర ఇబ్బందిపర పరిస్థితులు తలెత్తకోకుండా వర్షాల్లో సకాలం పడాలనీ ఆ కాశీ విశ్వేశ్వరుడుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ కన్వీనర్ కప్పల బండ మధుసూదన్ రెడ్డి,మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా,మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ కుమార్ యాదవ్,వైసిపి రాష్ట్ర నాయకులు కోన మురళీధర్ రెడ్డి,సీవీ రంగారెడ్డి,రాం రంగారెడ్డి,మాజీ కౌన్సిలర్లు వాల్మీకి శివరాంరమేష్ రెడ్డి వరదరాజులు నాయకులు కలగట్ల రాము మల్లికార్జున ఉభిచర్ల నారాయణస్వామి ఖురేషిఅన్వర్ కె ఎం రంగనాయకులు బళ్లారి హరినాథ్ రెడ్డి రంగప్రసాద్ రాయల్ అరుణ్ కుమార్ నేమతాబాద్ రఘునాథ్ రెడ్డి వెల్డింగ్ అబ్దుల్ రౌఫ్ పోలీస్ అబ్దుల్ ఎల్ ఐ సి హరినాథ్‌బిరెడ్డి,మహబూబ్ బాషాజాకందేవవారం ఇంతియాజ్ హుసేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.

**గుతి(సీమకిరణం న్యూస్) : జూలై 16 :** గుత్తి తహసీల్దార్ కార్యాలయం ముందర ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ అంజన ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ అంజన ప్రసాద్ మాట్లాడుతూ 565-689 సర్వే నంబర్ ప్రభుత్వ భూమి లో పట్టాలు ఇవ్వాలనితెలిపారు. లేకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల గ్రామల నుండి పెద్ద ఎత్తున కదలి వచ్చి రిలే దీక్షలో పాల్గొన్న మాదిగలు కరీడికొండ గ్రామం నుండి సోమశేఖర్ గురుప్రసాద్ సంజీవ విజయవర్ధన్ రంగదాసు రవి,ఊబిచర్ల గ్రామం నుండి మద్దిలేటి రంగనాయకులు మహేష్ మల్లి ఓబులేసు నాయకులు అడవి రాముడు శివశంకర్ లాలెప్ప రజాపురం లాలు ఆటో అంజి స్వీపర్స్ కాలనీ సుంకమ్మ అనిత లక్షమిదేవి మాదవి అపర్ణ శివమ్మ సరిత ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## రమణమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండించిన సిపిఎం నాయకులు..!!



**కడప,(సీమకిరణం న్యూస్) : జూలై 16 :** కడప నగరంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఎం నాయకులు కామనూరు శ్రీనివాసులురెడ్డి, మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రమణ మూర్తిపై జరిగిన మతోన్మాద దాడిని తీవ్రంగాఖండిస్తున్నామని తెలిపారు సమాజంలో శాంతి, సామరస్యాలకు భంగం కలిగించే ఇలాంటి మతోన్మాద చర్యలు ఏమాత్రం అంగీకారయోగ్యం కావన్నారు. మనుషుల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ,భయాందోళనలు సృష్టించే హింసాత్మక ఘటనలను ప్రజాస్వామ్యవాదులు ,లౌకికవాదులు అందరూ ఏకగ్రీవంగా ఖండించాలని పిలుపునిచ్చారు.దాడికి గురైన బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని,ఈ ఘటనకు పాల్పడిన బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు శాఖను ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో శాంతి, సామరస్యాలను పరిరక్షిం చేందుకు అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈసమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు రఘు, పాల్గొన్నారు.

# వందేళ్ల భూ సమస్యకు తెర









500 కుటుంబాలకు ఇంటి పట్టాల మార్గం సుగమం

22-ఏ నిషేధిత జాబితా నుంచి 8.10 ఎకరాల భూమి విముక్తి

కలెక్టర్ డా. ఏ.సిరి చొరవతో శాశ్వత పరిష్కారం

అధికారులను శాలువాలతో సత్కరించిన లబ్ధిదారులు

**కర్నూలు ప్రతినిధి, జూలై 16, (సీమకిరణం న్యూస్):** దాదాపు శతాబ్ద కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న కల్లూరు మండలం చింతల ముని నగర్ భూ సమస్యకు జిల్లా యంత్రాంగం శాశ్వత పరిష్కారం చూపింది. సర్వే నంబర్ 448/ఏ3 లోని 8.10 ఎకరాల ప్రభుత్వ భూమిని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించడంతో, అక్కడ నివసిస్తున్న 500 కుటుంబాలకు ఇంటి పట్టాలు పొందే మార్గం సుగమమైంది. 1982లో పట్టాలు ఉన్నప్పటికీ భూమి 22-ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో కొనుగోలు, విక్రయాలు జరపలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆధ్వర్యంలో అధికారులు పరిష్కారం చూపారు. దీంతో ఆనందోత్సాహాలతో కలెక్టరేట్‌కు చేరుకున్న లబ్ధిదారులు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులను శాలువాలతో సన్మానించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి మరో 20 ప్రధాన భూ సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పట్టా, ఇనాం, ప్రభుత్వ భూములతో పాటు 22-ఏ నిషేధిత జాబితాలోని లోపాలను సరిచేసి భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని వెల్లడించారు. రీ-సర్వేలో పాస్‌బుక్‌లు జారీకి ముందే ఆన్‌లైన్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### "మీ ఆనందమే మా సంతృప్తి"

లబ్ధిదారుల సన్మానంపై స్పందించిన కలెక్టర్, "సమస్యతో వచ్చారని భావించాను. కానీ సమస్య పరిష్కారమైన ఆనందాన్ని పంచుకోవడానికి వచ్చారని తెలిసి ఎంతో సంతోషంగా అనిపించింది. ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు.

### "ఇన్నేళ్ల టెన్షన్ ఒక్కరోజులో పోయింది"

భావోద్వేగానికి గురైన లబ్ధిదారులు "ఎన్నో ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగాం. ఆశలు వదిలేసుకున్న సమయంలో మా సమస్యకు పరిష్కారం లభించింది. ఇన్నేళ్ల మానసిక భారం ఒక్కరోజులో తొలగిపోయింది" అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్డీవో సందీప్ కుమార్ తో పాటు తహసీల్దార్ ఆంజనేయులుకు శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## సజ్జాదా నషీన్‌గా కొనసాగింపుపై వక్ఫ్ బోర్డు సమాధానం చెప్పాలి : అక్బర్ బాషా



**నెల్లూరు, ఆత్మకూరు, ఏ.ఎస్.పేట, జూలై 16, (సీమకిరణం న్యూస్) :** ఏ.ఎస్.పేటలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హజ్రత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ (రహమతాబాద్) దర్గా వ్యవహారంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని జనసేన మండల నాయకుడు సయ్యద్ అక్బర్ బాషా ఆరోపించారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారికంగా రెండుసార్లు స్పందిస్తూ మహిళలు, చిన్నారులపై తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తులు మత సంస్థల్లో ఆధ్యాత్మిక బాధ్యతల్లో కొనసాగకూడదని స్పష్టం చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు వక్ఫ్ బోర్డు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హఫీజ్ బాషాను ముతవల్లీ పదవి నుంచి తొలగించిన వక్ఫ్ బోర్డు, అదే వ్యక్తిని సజ్జాదా నషీన్‌గా కొనసాగించడం ఎలా సమంజసమవుతుందని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ముతవల్లీగా కొనసాగడానికి అనర్హుడని భావిస్తే, అదే వ్యక్తి దర్గా ఆధ్యాత్మిక పీఠాధిపతిగా ఎలా కొనసాగుతున్నారో ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. కొంతమంది మహిళలు చేసిన ఆరోపణలపై కేసులు విచారణలో ఉన్న నేపథ్యంలో దర్గా పవిత్రత, భక్తుల విశ్వాసం, ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశాన్ని వక్ఫ్ బోర్డు అత్యంత బాధ్యతతో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ముతవల్లీ పదవి విషయంలో ఒక విధానం, సజ్జాదా నషీన్ పదవి విషయంలో మరో విధానం ఎందుకు అమలు చేస్తున్నారో వక్ఫ్ బోర్డు ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో నెలకొన్న అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు, హైకోర్టు పరిణామాలు, ప్రజల విజ్ఞప్తులను కూడా పట్టించుకోకుండా వక్ఫ్ బోర్డు మౌనం కొనసాగిస్తే, ప్రజాస్వామ్యబద్ధంగా జనసేన పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే దర్గా పరిరక్షణ కోసం ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమేనని, మత సంస్థల పవిత్రతను కాపాడటం, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టడం వక్ఫ్ బోర్డు బాధ్యత అని పేర్కొన్నారు. భక్తులు, స్థానికుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని వక్ఫ్ బోర్డు త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## రాజీవ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సరికాదు: తెదేపా నేతలు





**ఎమ్మిగనూరు (సీమకిరణం న్యూస్) :జూలై 16:** ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పై వైసీపీ ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని పట్టణ తెదేపా నేతలు అన్నారు.పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప,టిడిపి పట్టణ వైస్ ప్రెసిడెంట్ కలిముల్లా,టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి దామా నరసింహులు, టిడిపి పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీలు యూకే వీరేంద్ర,మహేంద్ర బాబు,టిడిపి పట్టణ కోశాధికారి సి విజయలక్ష్మి లు గురువారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీపై రాజీవ్ రెడ్డి అసత్యాలు,అవాస్తవ ఆరోపణలు చేయడం బాధాకరమని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, నిరాధార ఆరోప ణలు చేయడం సరికాదని సూచించారు. ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజలకు వెల్లడించాలని,లేకపోతే తప్పుడు ప్రచారాలు నిలిపివేయా లని డిమాండ్ చేశారు.టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. గంజెహళ్లి గ్రామంలో మట్టి తవ్వకాలపై అవినీతి, అక్రమాలు జరిగాయంటూ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.ప్రజలను తప్పుదోవ పట్టించే ఆరోపణలు కాకుండా వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.బీవీ కుటుంబం గత 40 ఏళ్లుగా రాజకీయాలు చేస్తూనే నియోజక వర్గమును అభివృద్ధి చేశారన్నారు.వైసీపీ నాయకులకు చేతనైతే అభివృద్ధిలో పోటీపడి ప్రజలు మనసు గెలుచుకోవాలని లేదంటే మరోసారి ఓటమి తప్పదని అన్నారు. రాష్ట్రంలో చేనేతలకు తెలుగుదేశం పార్టీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిం దన్నారు.నమస్తే ఎమ్మిగనూరు పేరుతో ప్రజలను మోసం చేసే రాజకీయ డ్రామాలు చేస్తున్నారని,ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా అబద్ధాల రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# జూలై 24న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఘనంగా నిర్వహణ


తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య సమన్వయంతో విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం లక్ష్యం

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు, ఆదిత్య న్యూస్ జూలై 16:** విద్యలో నాణ్యతను పెంపొందించడం, తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య సమన్వయంతో విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే (మెగా పి.టి.ఎమ్.) కార్యక్రమాన్ని ఈ నెల జూలై 24వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో మెగా పేరెంట్స్ డే, మరియు సంబంధించిన అంశాలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దుకోవడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి స్వయంగా తయారు చేసిన ఆహ్వాన పత్రిక ద్వారా తన తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానిస్తారని చెప్పారు. తల్లిదండ్రులిద్దరూ కూడా తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై పిల్లల విద్యా పురోగతి, అభ్యాస స్థాయి, ప్రవర్తన, క్రమశిక్షణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో నేరుగా చర్చించాలని సూచించారు. ఈ సమావేశాన్ని కేవలం సమీక్షా సమావేశంగా కాకుండా కుటుంబ సమేతంగా పాల్గొనే వేడుకగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లుల కోసం ముగ్గుల పోటీ, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి పోటీలు, తండ్రుల కోసం టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుడు) తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా తల్లిదండ్రుల్లో పాఠశాలల పట్ల మరింత అనుబంధం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమం మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు--తల్లిదండ్రుల వన్-ఆన్-వన్ సమావేశాలు, విద్యార్థుల విద్యా ప్రగతిపై సమగ్ర సమీక్ష, సాంస్కృతిక కార్యక్రమాలు, 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే అంశంపై అవగాహన కార్యక్రమం, లీప్ మరియు డోనర్ యాప్ ల పరిచయం, అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 'లీప్' యాప్ తో ఇంటి నుంచే విద్యార్థుల విద్యా ప్రగతి మెగా పేరెంట్స్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రాజూాా (లీప్) యాప్ ను ప్రతి తల్లిదండ్రి మొబైల్లో డౌన్లోడ్ చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల పరీక్షల ఫలితాలు, సబ్జెక్టుల వారీగా అభ్యాస సామర్థ్యం, రోజువారీ హాజరు, నేర్చుకునే పురోగతి, పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యను తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించేలా ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు, దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో డోనర్ యాప్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ యాప్ ద్వారా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని కలెక్టర్ తెలిపారు. తల్లికి వందనం' పథకం అమలులో సాంకేతిక కారణాల వల్ల 390 సమస్యలు ఉన్నాయని, వీటిని కూడా త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వారంలోపు అన్ని పాఠశాలల్లో నియామకాలు పూర్తవుతాయని తెలిపారు. వలస కుటుంబాల పిల్లల కోసం ప్రతిపాదించిన 100 సీజనల్ హాస్టళ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 12 కేజీబీవీలు, 4 బీసీ వెల్ఫేర్, 7 సోషల్ వెల్ఫేర్ పాఠశాలలను ప్రారంభించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మంత్రాలయం, పత్తికొండలో రెండు ఎంజేపీ పాఠశాలలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మన బడి మన భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా అతను గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు చాలా వరకు పంపిణీ చేయడం జరుగుతుంది అని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం -- వేల మందికి లబ్ధి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న 1,142 బల్క్ కేసులను పరిష్కరించడం ద్వారా 3,319 మంది లబ్ధిదారులకు న్యాయం జరిగిందని తెలిపారు. ఇటీవల 120 మందికి కారుణ్య నియామకాలు కల్పించామని కలెక్టర్ చెప్పారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో డీఈవో జి. సుధాకర్, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మీరు పొడవుగా ఉంటారా అయితే మీకు క్యాన్సర్ ముప్పు పొంచిఉన్నట్లే!



పొట్టిగా ఉండేవారితో పోలిస్తే కాస్తంత పొడవు ఉంటే ఆ ఆత్మవిశ్వాసమే వేరుగా ఉంటుంది. అయితే పొడవు మన పాలిట శాపంగా మారుతుందని తాజా అధ్యయనం ఒకటి స్పష్టం చేసింది. ఎత్తు ఎక్కువ ఉన్నవారికి క్యాన్సర్ ముప్పు అధికమని 'యూకే మిలియన్ విమెన్ స్టడీ' తేల్చింది. తాము అధ్యయనం చేసిన 17 మంది పొడుగు వ్యక్తులలో 15 మంది క్యాన్సర్ బాధితులేనని తెలిపింది. పొట్టి వారితో పోలిస్తే పొడవుగా ఉన్న వారు త్వరగా క్యాన్సర్ బారినపడతారని అధ్యయనం పేర్కొన్నది. పొడుగు వ్యక్తులు పాంక్రియాస్, ఓవరీ, ప్రొస్టేట్, కిడ్నీ, స్కిన్ (మెలానోమా), బ్రెస్ట్ (మెనోపాజ్ ముందు, వెనక), పెద్దపేగు, యుటెరస్ (ఎండోమెట్రియం) వంటి క్యాన్సర్ల బారినపడే అవకాశం ఉన్నదని వరల్డ్ క్యాన్సర్ రిసెర్చ్ ఫండ్ తెలిపింది. పెరిగే ప్రతి 10 సెంటీమీటర్ల ఎత్తుకు క్యాన్సర్ వచ్చే ముప్పు 16 శాతం ఉంటుందని వివరించింది.

### ఎత్తుకు క్యాన్సర్‌కు సంబంధం ఏమిటి?

ఎత్తు ఎక్కువగా ఉన్న వారిలో కణాలు పెద్ద సంఖ్య లో ఉంటాయి. క్యాన్సర్ ముప్పుకు ఇది కూడా ఒక కారణం. పొడవు ఎక్కువగా ఉన్న వ్యక్తులలో ఎక్కువ కణాలతో పొడవాటి పెద్ద పేగు ఉంటుంది. ఇది పెద్ద పేగు క్యాన్సర్‌కు కారణం అవుతుంది. ఒక కణం విభజనకు గురై కొత్త కణం తయారైనప్పుడు ఏర్పడే జన్యువులు దెబ్బతినడం వల్ల కూడా క్యాన్సర్ అభివృద్ధి చెందుతుంది. ఇలా ఎక్కువ సార్లు జన్యువులు దెబ్బతింటే క్యాన్సర్ రిస్క్ కూడా ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. కొన్ని పరిశోధనల ప్రకారం పొడవాటి వ్యక్తులలో పెద్ద మొత్తంలో కణాలు క్యాన్సర్ అభివృద్ధికి కారకంగా మారతాయి. ఇన్సులిన్ లాంటి గ్రోత్ ఫ్యాక్టర్ 1 (ఐజీఎఫ్-1) హార్మోన్ వల్ల కూడా క్యాన్సర్ బారినపడే అవకాశం ఉన్నది. అయితే, ఐజీఎఫ్-1 స్థాయిలు సగటు కంటే ఎక్కువగా ఉంటే ప్రొస్టేట్, రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

# షేక్ హసీనాపై మరో ఐదు హత్య కేసులు నమోదు



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. తాజాగా ఆమెపై మరో ఐదు హత్య కేసులు నమోదయ్యాయి. హసీనాతోపాటు మాజీ మంత్రులు, అనుచరులపై ఈ కేసులు నమోదైనట్లు స్థానిక మీడియా నివేదించింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా యువత ఆందోళనల నేపథ్యంలో దేశం విడిచి వెళ్లిన మాజీ ప్రధాని హసీనా.. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆ అల్లర్ల సమయంలో ఐదుగురిని చంపినందుకు పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా, ఆమె కేబినెట్‌లోని మాజీ మంత్రులపై ఈ హత్య కేసులు నమోదైనట్లు సదరు మీడియా వెల్లడించింది. దీంతో ఇప్పటి వరకూ హసీనాపై నమోదైన కేసుల సంఖ్య 89కి పెరిగింది. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారడంతో.. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనంతరం ప్రాణాలను దక్కించుకునేందుకు సోదరితో కలిసి దేశం వీడారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. హసీనా దేశం వీడిన తర్వాత రాజకీయ అస్థిర పరిస్థితుల మధ్య బంగ్లాదేశ్‌లో నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే.

# ఎన్నికల్లో వినేష్ ఫోగట్‌ను కాంగ్రెస్ బరిలోకి దించనుందా?




కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సోమవారం సమావేశమై హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలకు 34 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. బుధవారం నాటికి తుది జాబితాను విడుదల చేస్తామని హర్యానా ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపక్ బబారియా తెలిపారు. వినేష్ ఫోగట్ చుట్టూ ఉన్న ఊహాగానాలకు కూడా మంగళవారంతో తెరపడుతుందని ఆయన అన్నారు. "ఈ రోజు, హర్యానా కోసం కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ 49 పేర్లతో జాబితాను సమర్పించింది. వాటిలో 34 ఆమోదించబడ్డాయి. మరో 15 పెండింగ్‌లో ఉన్నాయి" అని బబారియా చెప్పారు. 22 మంది (సిట్టింగ్) ఎమ్మెల్యేల పేర్లు కూడా క్లియర్ చేశామని, రేపు (మంగళవారం) సమావేశం కొనసాగుతుందని, రేపు మరుసటి రోజు తుది జాబితాను ప్రకటిస్తారని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు. సమీక్షా కమిటీకి కొందరి పేర్లను పంపామని, కాంగ్రెస్ హర్యానా యూనిట్ చీఫ్, లెజిస్లేచర్ పార్టీ లీడర్‌తో కూడిన ప్యానెల్ మంగళవారం వారి పేర్లను పిలుస్తుందని బబారియా చెప్పారు. రెండుసార్లకు మించి ఎన్నికల్లో ఓడిపోని, సర్వేల్లో పేర్లు వచ్చిన నాయకుల గెలుపు ప్రాతిపదికన అభ్యర్థిత్వానికి కొలమానాలు ఆధారపడి ఉన్నాయని ఆయన అన్నారు. సోమవారం ఆమోదించిన జాబితాలో మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా పేరు కూడా ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మంగళవారం కూడా సమావేశం కొనసాగుతుందని, మిగిలిన 41 సీట్లపై చర్చ జరుగుతుందని బబారియా తెలిపారు. మొదటి జాబితాలో అందరి పేర్లను ప్రకటిస్తారా లేక కొన్నింటిని పెండింగ్‌లో ఉంచుతారా అనే ప్రశ్నకు బబారియా మాట్లాడుతూ.. అందరి పేర్లను కలిపి విడుదల చేస్తామని చెప్పారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 5కి ఎన్నికల సంఘం శనివారం వాయిదా వేసింది. శతాబ్దాల నాటి బిష్ణోయ్ కమ్యూనిటీ పండుగను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8న జరుగుతుందని ఎన్నికల సంఘం తెలిపింది.

# ఏపీ రైతులకు గుడ్ న్యూస్.. అకౌంట్లలోకి రూ.20,000..?



ఏపీ ప్రభుత్వం రైతులకి గుడ్ న్యూస్ చెప్పాలని రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ సంవత్సరం అన్నదాత సుఖీభవ స్కీం కింద 20,000 ఇవ్వాల్సి ఉంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఇస్తున్న రూ. 6000 తీసేస్తే ఇంకా రూ.14000 చెల్లించాల్సి ఉంటుంది. ఈ డబ్బులు ఎప్పుడు ఇస్తారు అని రైతులు ఎదురుచూస్తున్నారు. ఏపీలో ఖరీఫ్ సీజన్ మొదలై ఇప్పటికే ముగిసే టైం వచ్చేస్తోంది. ప్రభుత్వం ఇవ్వాలనుకున్న డబ్బుల్ని నిజానికి పెట్టుబడి సహాయం అంటే పంట వేయకముందే ఇవ్వాలి. తద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తారు. కానీ ప్రభుత్వం ఆ పని ఇంకా చేయలేదు. అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడడం వలన రైతులకు ఇంకా ఈ సహాయం అందలేదు. ఏపీ ప్రభుత్వం ఇప్పటిదాకా సూపర్ సిక్స్ లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. మరో 10 రోజులు అయితే ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయిపోతుంది. ఖజానాల్లో చూస్తే డబ్బులు లేవు. వరదలు వలన రైతులు వరద బాధితులకు సహాయం చేయడానికి చాలా డబ్బులు ఖర్చు అయిపోతుంది. అందుకని సూపర్ సిక్స్ పథకాల అమలు ఇంకా సవాలుగా మారనుంది. అధికారులు చెబుతున్న దాని ప్రకారం చూస్తే దసరా లేదా దీపావళి పండుగకు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించే అవకాశం కనబడుతోంది. ఈ సంవత్సరం రైతుల అకౌంట్లో 7,000 చొప్పున జమ చేసి మిగతా డబ్బును వచ్చే సంవత్సరం మార్చి 31 లోపు జమ చేస్తారని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడడం వలన రైతులకు ఇంకా ఈ సహాయం అందలేదు. ఏపీ ప్రభుత్వం ఇప్పటిదాకా సూపర్ సిక్స్ లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. మరో 10 రోజులు అయితే ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయిపోతుంది. ఇది జరిగితే ఖరీఫ్ రబీ తో సంబంధం లేకుండా డబ్బులు ఇచ్చినట్లు అవుతుంది. ఇది ఇలా ఉండగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలైనా ఇంకా రైతు భరోసా పథకాన్ని అమలు చేయలేదు. దానికి సంబంధించిన గైడ్లైన్స్ ని రూపొందించే పనిలో ఉన్నారు, ఏపీ ప్రభుత్వం కూడా ఇలా గైడ్లైన్స్ ని రూపొందించాలి అనుకుంటే నిధులు విడుదల ఇంకా ఆలస్యం అవుతుంది. మరి ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

# కేసీఆర్ ముందుచూపు తప్పిన ముంపు ముప్పు లోతట్టు కాలనీల రూపురేఖలు మార్చిన ఎస్ఎన్‌డీపీ


**175 కాలనీల్లో వరద గండం తప్పించిన ఎస్ఎన్‌డీపీ**

**4 లక్షల కుటుంబాలకు ముంపు నుంచి శాశ్వత భరోసా**




విజన్ ఉండాలే కానీ ఎంతటి విపత్తునైనా సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు అక్షరాల నిరూపించింది. గడిచిన మూడు రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ మినహా ఖమ్మం, ఇతర పట్టణాల్లో వరద ముంపునకు జనం విలవిలలాడుతున్నారు. నిద్రలేని కాలరాత్రులు గడుపుతు న్నారు. కూడు, గూడు లేకుండా జనం అల్లాడిపోతు న్నారంటే.. వరద ముంపు ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అయితే రెండు సెంటీమీటర్ల వర్షానికే అతలాకుతలమయ్యే హైదరాబాద్ మహా నగరం..ప్రస్తుతం ఎంతటి వర్షపాతం నమోదైనా తట్టుకుంటున్నది. దీని కారణం ఎస్ఎన్‌డీపీ. ఈ ప్రాజెక్టు పూర్తయిన చోట వరద నీరు సాఫీగా నాలాల ద్వారా మూసీలోకి చేరుతున్నది. నాటి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నేడు మహా ఉపశమనం లభించింది. ఒకప్పుడు భారీ వర్షాలు, వరదలు వచ్చిన ప్రతి సందర్భంలోనూ హైదరాబాద్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యేవి. జనజీవనం అస్తవ్యస్తమయ్యేది. 2020 అక్టోబర్ నాటి కుండపోత వర్షాల తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమాన్ని (ఎస్ఎన్‌డీపీ) చేపట్టి.. మహానగర వరద ముంపు కష్టాలను శాశ్వతంగా దూరం చేశారు. సరిగ్గా వందేండ్ల తర్వాత అక్టోబర్ 2020 సంవత్సరంలో కురిసిన కుండపోత వర్షాలతో (20 సెంటీమీటర్లు) గ్రేటర్ జనజీవనం అతలాకుతలమైంది. ఇండ్లు, కాలనీల్లో వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు బతుకుజీవుడా అంటూ జీవనం సాగించారు. దాదాపు 40వేల కుటుంబాలు అల్లాడిపోయాయి. ఈ నేపథ్యంలోనే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భవిష్యత్‌లోనూ కుండపోత వర్షాలు కురిసినా.. ప్రజలకు వరద నీటి ప్రభావం లేకుండా ఉండేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నది. అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అప్పటి పురపాలక శాఖ కేటీఆర్ సారథ్యంలో వ్యూహాత్మక నాలా అభివృద్ధి పథకానికి (ఎస్ఎన్‌డీపీ) శ్రీకారం చుట్టారు. ఎస్ఆర్‌డీపీ ఫేజ్-1 కింద రూ.985.45కోట్ల నిధులు మంజూరయ్యాయి. చెరువులు, కుంటలు, తూముల అభివృద్ధి తదితర పనులతో పాటు నాలాల విస్తరణ, ఆధునీకరణ, వర్షపు నీరు వెళ్లేందుకు మార్గాలు లేని చోట్ల కొత్త నిర్మాణాలు, కుచించుకుపోయిన చోట నాలా విస్తరణ, రహదారి కంటే ఎత్తున్న నాలాను సమతుల్యంగా చేయడం, వరద నీటి కాల్వల బలోపేతానికి చర్యలు చేపట్టారు. ఫలితంగా తొలి విడతగా చేపట్టిన ఎస్ఎన్‌డీపీలో భాగంగా 58 చోట్ల చేపట్టిన పనుల్లో 41 ప్రాంతాల్లో పూర్తయ్యాయి. 69.48 కిలోమీటర్ల పనుల్లో 42.48 కిలోమీటర్ల మేర పూర్తి కావడంతో 175 కాలనీలు లబ్ధి పొందాయి. 4 లక్షలకు పైగా కుటుంబాలు వరద ముంపు నుంచి శాశ్వతంగా భరోసా దక్కింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క చోటా నాలా పనులను పూర్తి చేయలేదు..పురోగతిలో ఉన్న వాటిని పట్టించుకోలేదు. నేటికీ 17 చోట్ల పనులు నత్తనడకన జరుగుతుండటంతో ఆ ప్రాంతాల్లో వరద కష్టాలు తప్పడం లేదు. రెండు రోజుల కిందట అల్లాపూర్, కూకట్‌పల్లిలో 20 ఇండ్లు నీట మునగడానికి నత్తనడకన సాగుతున్న నాలా పనులే నిదర్శమని అధికారులే పేర్కొనడం గమనార్హం.

# రాత్రి పడుకునే ముందు రెండు లవంగాలు తినండి, దీని తర్వాత ఏమి జరుగుతుందో మీరు నమ్మలేరు.



ఈ రోజు మనం మీ వంటగదిలో సులువుగా లభించే సహజసిద్ధమైన రెమెడీ గురించి చర్చిస్తాం - లవంగాలు. లవంగాల యొక్క అద్భుతమైన ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు, ఇది పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, ఈ వీడియోలో పురుషులకు, ముఖ్యంగా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్న పురుషులకు లవంగం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాము.

### పురుషులకు లవంగాల వల్ల కలిగే ప్రయోజనాలు

లవంగాలలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది, ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కానీ పురుషుల విషయానికి వస్తే, లవంగం ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది:

**1.** శీఘ్ర స్ఖలనం: చాలా మంది పురుషులు శీఘ్ర స?లనం సమస్యతో బాధపడుతున్నారు, అందులో వారు సంభోగించిన ఒక నిమిషంలోపే స్ఖలనం చేయబడతారు, ఇది వారి సంబంధంలో అసంతృప్తిని సృష్టిస్తుంది. లవంగాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్యను సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడుతుంది.

**2.** అంగస్తంభన: అంగస్తంభన సమస్యతో బాధపడే పురుషులకు కూడా లవంగం మేలు చేస్తుంది, ఇందులో వారి ప్రైవేట్ భాగాలలో ఎలాంటి టెన్షన్ ఉండదు. లవంగాలలో ఉండే క్రియాశీల పదార్థాలు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, పురుషుల ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన అంగస్తంభనలను సాధించడంలో సహాయపడతాయి.

**3.** స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరుస్తుంది: తక్కువ స్పెర్మ్ కౌంట్ లేదా తక్కువ స్పెర్మ్ కౌంట్ ఉన్న పురుషులకు లవంగం ఒక అద్భుత పరిష్కారంగా నిరూపించగలదు. లవంగం స్పెర్మ్ కౌంట్‌ను పెంచడంలో మరియు వారి కార్యకలాపాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది, తద్వారా పునరుత్పత్తి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

**4.** బ్లడ్ షుగర్ కంట్రోల్: యూజినాల్ అనే పదార్థం లవంగాలలో ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

**5.** క్యాన్సర్ నిరోధక లక్షణాలు: లవంగాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**6.** దంత ఆరోగ్యం: లవంగం పంటి నొప్పికి కూడా ప్రభావవంతంగా ఉంటుంది. నొప్పిగా ఉన్న దంతాల మధ్య ఒక లవంగాన్ని ఉంచడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

**7.** జీర్ణ ఆరోగ్యం: లవంగం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా మీరు తిన్న ఆహారం జీర్ణం అవుతుంది మరియు బాగా గ్రహించబడుతుంది.


**8.** నోటి దుర్వాసన: నోటి దుర్వాసన ఉన్నవారికి లవంగాలు నమలడం మేలు చేస్తుంది.

**9.** రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయకారి: లవంగం రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది, మీ శరీరాన్ని ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది.

### లవంగాలను ఎలా తీసుకోవాలి

ఈ ప్రయోజనాలను పొందడానికి, మీరు ప్రతిరోజూ రెండు నుండి మూడు లవంగాలను తినవచ్చు. మీరు దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో లేదా రాత్రి భోజనం తర్వాత పాలు లేదా నీటితో తీసుకోవచ్చు. లవంగాన్ని బాగా నమిలి మింగాలి. జాగ్రత్తజి లవంగాలు చాలా ప్రయోజనకరమైనవి అయినప్పటికీ, వాటిని అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో చికాకు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్యలను నివారించడానికి, సిఫార్సు చేసిన పరిమాణంలో మాత్రమే తినండి.

# 2030 నాటికి ఈ 7 నగరాలు హఠాత్తుగా కనుమరుగవుతాయి!



మీరు కొన్నేళ్లుగా నివసిస్తున్న ఇల్లు లేదా నగరం అకస్మాత్తుగా ఒక రోజు అదృశ్యమవుతుందని మీకు తెలిస్తే మీరు ఏమి చేస్తారు ? కచ్చితంగా టెన్షన్ ఉంటుంది. అయితే ఇది మేం చెప్పడం లేదు. ఐపీసీసీ నివేదిక ఇదే చెబుతోంది. 2030 నాటికి గ్రహం మీద గణనీయమైన మార్పులు సంభవిస్తాయని అంచనా. వాతావరణ మార్పులపై మన ప్రభుత్వాల నుండి ఖచ్చితమైన చర్యను మేము ఆశించవచ్చు, కానీ చర్య తీసుకోకపోతే, కొన్ని నగరాలు అప్పటికి కొద్దికాలంలోనే అదృశ్యమయ్యే అవకాశం ఉంది. %ఖాజజ% నివేదికను పరిశీలిస్తే, పెరుగుతున్న వాతావరణ మార్పులు మరియు గ్లోబల్ వార్మింగ్ కారణంగా, ప్రపంచంలోని అనేక నగరాలు 2030 నాటికి మునిగిపోయే అవకాశం ఉంది. దాని గురించి తెలుసుకుందాం.

**ఆమ్‌స్టర్‌డామ్, నెదర్లాండ్స్**

పెరుగుతున్న జలాలను సూచించే సముద్ర మట్టం అంచనాలతో, ఆనకట్టలు మరియు కట్టలతో సహా నెదర్లాండ్స్‌లో వరద రక్షణ వ్యవస్థలు చాలా ముఖ్యమైనవిగా మారతాయి. శీతోష్ణస్థితి మార్పు మునిగిపోయే సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. న్యూ ఓర్లీన్స్ నీటి పెరుగుదలకు వ్యతిరేకంగా రక్షిత లెవీ వ్యవస్థపై ఆధారపడుతుంది. ఈ రక్షణలు లేకుండా, నగరం సముద్ర మట్టం పెరుగుదలకు మరింత హాని కలిగిస్తుంది మరియు నష్టం విపత్తుగా ఉండవచ్చు.

**హో చి మిన్ సిటీ, వియత్నాం**

హో చి మిన్ సిటీ యొక్క తూర్పు జిల్లా చాలా ప్రమాదంలో ఉంది. మెకాంగ్ డెల్టాతో పాటు నగరానికి కూడా ప్రమాదం పెరుగుతోంది. ఇది 2030 నాటికి మునిగిపోకపోతే, అది వరదలకు మరింత హాని కలిగిస్తుంది.

**వెనిస్, ఇటలీ**

వెనిస్ సముద్ర మట్టాలు పెరగడం మరియు దాని స్వంత మునిగిపోవడం అనే ద్వంద్వ సవాలును ఎదుర్కొంటుంది, ఇది సంవత్సరానికి 2 మిల్లీమీటర్ల చొప్పున పెరుగుతోంది. తీవ్రమైన వరదలు ఇప్పటికే నగరాన్ని ప్రభావితం చేశాయి మరియు వాతావరణ మార్పు తరచుగా అధిక ఆటుపోట్లకు కారణమవుతుందని భావిస్తున్నారు.

**బ్యాంకాక్, థాయిలాండ్**

నివేదికల ప్రకారం, థాయ్ రాజధాని వేగంగా మునిగిపోతోంది, సంవత్సరానికి 2-3 సెం.మీ. 2030 నాటికి, సముత్ ప్రకాన్, తా ఖమ్ మరియు దాని ప్రధాన విమానాశ్రయం, సువర్ణభూమి ఇంటర్నేషనల్ యొక్క ముఖ్యమైన భాగాలు మునిగిపోవచ్చు.

**మాల్దీవులుజి**

ద్వీప దేశం సముద్ర మట్టాలు పెరగడం గురించి చాలా కాలంగా తెలుసు మరియు సమస్యను పరిష్కరించడానికి తేలియాడే నగరాన్ని నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్‌తో సహా మాల్దీవుల రాజధాని కూడా అధిక ఆటుపోట్ల కారణంగా ప్రమాదంలో ఉంది.

**బస్రా, ఇరాక్**

షట్ అల్-అరబ్ నది వెంబడి ఉన్న ఇరాక్ యొక్క ప్రధాన నౌకాశ్రయ నగరమైన బస్రా, దాని సంక్లిష్టమైన కాలువలు, క్రీక్స్ మరియు చుట్టుపక్కల చిత్తడి నేలల కారణంగా సముద్ర మట్టాలు పెరిగే ప్రమాదం ఉంది. వెల్లుల్లి కూరగాయలా లేక మసాలా కాదా, మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన సరైన సమాధానం ఏమిటి?హరికేన్ పీడిత ప్రాంతంలో ఉన్న సవన్నా తీర కోత మరియు వరదల ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది. ఉత్తరాన సవన్నా నది మరియు దక్షిణాన ఒగీచీ నది రెండూ నదిని దాటి ప్రమాదాన్ని పెంచుతాయి.

**భారతదేశంలోని కోల్‌కతాలో**

కోల్‌కతా ప్రస్తుతం గందరగోళంలో ఉన్న భారతీయ నగరం. ఇక్కడి అభివృద్ధి వల్ల చుట్టుపక్కల సారవంతమైన భూమికి భారీ నష్టం వాటిల్లుతోంది. దాని నిజమైన ప్రభావం వాతావరణంపై ఉంటుంది. దీంతో పెద్ద ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రుతుపవనాలు నష్టం కలిగిస్తున్నాయి.

**నగోయా, జపాన్**


చిన్న దేశం జపాన్‌ది కూడా ఇదే పరిస్థితి. ఈ దేశంలో ప్రకృతి ఇప్పటికే తన ప్రమాదకరమైన రూపాన్ని చూపించింది. సముద్ర మట్టాలు పెరగడం జపాన్ తీరప్రాంత నగరాలకు, ముఖ్యంగా పారిశ్రామిక నౌకాశ్రయం నగోయాకు ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా మే మరియు అక్టోబర్‌లలో టైఫూన్‌ల సమయంలో వాతావరణం మరింత తీవ్రంగా ఉంటుంది.

# ఇంకా పూర్తికాని పరీక్షలు సీపీగెట్ సీట్ల కేటాయింపు ఆలస్యం!



పీజీ ఫస్టియర్ సీట్ల భర్తీకి నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్(సీపీగెట్) సీట్ల కేటాయింపు ఆలస్యంకానుంది. ఇటు వర్షాలతోపాటు, ఇంకా పీజీ ఫస్టియర్‌లోని విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు పూర్తికాకపోవడంతో ఇప్పట్లో ఫస్టియర్ విద్యార్థులకు సీట్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్నది. సీపీగెట్ మొదటి విడత కౌన్సెలింగ్ కొనసాగుతున్నది. షెడ్యూల్ ప్రకారం 4న సీట్లను కేటాయించాల్సి ఉంది. అయితే ఇది అనుమానంగానే కనిపిస్తున్నది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఓ నాలుగైదు రోజులు ఆగి సీట్లను కేటాయించాలని అధికారులు భావిస్తున్నారు. 278 పీజీ కాలేజీల్లో 44వేలకు పైగా సీట్లుండగా, ఈడబ్ల్యూఎస్ సీట్లను కలుపుకుంటే వీటి సంఖ్య 50వేలకు చేరుతుంది. ఈ ఏడాది 73వేల మంది దరఖాస్తు చేసుకోగా, 61వేల మంది (94,.57శాతం) క్వాలిఫై అయ్యారు. కొంత కాలంగా పీజీ కోర్సుల్లో సీట్లు నిండటంలేదు. ఏటా 45శాతం సీట్లు మాత్రమే నిండుతున్నాయి. ఈ ఏడాది క్లినికల్ న్యూట్రిషన్, న్యూట్రిషన్ వంటి కోర్సుల్లో సీట్లు పెంచుకునేందుకు పలు కాలేజీలు ముందుకొచ్చాయి. దీంతో ఆయా కోర్సుల్లో స్వల్పంగా సీట్లు పెంచుకున్నట్టు అధికారులు తెలిపారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల సీట్ల భర్తీకి నిర్వహించే పీజీఈసెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌పై వర్షాల ఎఫెక్ట్ పడింది. రాష్ట్రంలో వర్షాలు, వరదల నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో విద్యుత్తు, ఇంటర్‌నెట్ సరఫరాలో అంతరాయం తలెత్తిన నేపథ్యంలో మొదటి విడత షెడ్యూల్‌ను అధికారులు సవరించారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ గడువు ముగియగా, మంగళవారం వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు. 4,5 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదుకు, 6న సవరణకు అవకాశామిచ్చారు. 9న సీట్లు కేటాయిస్తారు. 10 నుంచి 13 వరకు కాలేజీల్లో రిపోర్ట్‌చేయాల్సి ఉంటుంది. 10 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయి. కొన్ని ఎం ఫార్మసీ సీట్లకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంతవరకు అనుమతివ్వలేదు.

# అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శం ఎక్స్‌లో మేధావుల మధ్య చర్చ



అభివృద్ధి అంశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనుసరించిన విధానాలు, పరిపాలన విధానాలు ఆదర్శనీయమని, అవే తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపాయని సోషల్‌మీడియాలో ఆర్థికవేత్తలు, మేధావుల మధ్య ఆసక్తికర చర్చ కొనసాగుతున్నది. ఎక్స్ వేదికగా ముత్తుకృష్ణన్ అనే ఆర్థికవేత్త '2014 నుంచి 2023 వరకు తెలంగాణ సాధించిన అభివృద్ధిని భారతదేశంలోని మరే రాష్ట్రం సాధించలేదు. ఇది నా స్వంత పరిశోధనల నుంచి తెలుసుకున్నది. కేసీఆర్ గత దశాబ్ద కాలంగా తెలంగాణకు ఆర్థికంగా, సామాజికంగా అద్భుతమైన అభివృద్ధిని చేశారని నా పరిశోధనతో నేను నిర్ధారించాను. అయినప్పటికీ తెలంగాణ ప్రజలు ఎందుకు అలా తిరస్కరించారో నాకు తెలియడం లేదు' అని అభిప్రాయం వ్యక్తం చేశారు. దానిపై మరో ఆర్థిక, సామాజికవేత్త అర్వింద్ వారియర్ స్పందిస్తూ 'నేను 2021లో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల అభివృద్ధి నమూనాను పరిశోధించడం ప్రారంభించాను. 2014 నుంచి 2023 వరకు తెలంగాణ ప్రభుత్వం సాధించిన భారీ విజయాలను చూసి ఆశ్చర్యపోయా' అని వెల్లడించారు. వారిద్దరే కాదు ఆ పోస్టుపై అనేక మంది మేధావులు తెలంగాణ అభివృద్ధిపై పోస్టులు పెడుతూ తమ పరిశోధనలు, అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com